

ఉపాధ్యాయ సమస్యలపై

26న కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 26వ తేదీ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఎపిటిఎఫ్ 1938 నేతృత్వంలో జిల్లా కలెక్టర్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కిరణ్‌కుమార్, నాథముని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఉపాధ్యాయుల సమస్యలపు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వైసిపి హయాంలో..

ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి- పుంగనూరు

అభివృద్ధి ఎన్నడూ లేనివిధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో అటు రాష్ట్రంలో, కానీ ఇటు పుంగనూరు నియోజకవర్గంలో జరిగిందని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మూడవరోజు పల్లెబాట కార్యక్రమాన్ని పుంగనూరు మండలంలోని భీమగానిపల్లి, మోదుగులపల్లి, నేతిగుంట్లపల్లి, బొడేవారిపల్లి పంచాయతీ పరిధిలోని 32పల్లెల్లో శనివారం మంత్రి పర్యటించారు. పల్లెబాటలో వచ్చిన సమస్యలు అన్ని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మార్చిన ఘనత సిఎం జగన్ మోహన్ రెడ్డిదే అని అన్నారు. సంక్షేమంలో సిఎం వైఎస్ జగన్‌ను మించిన ముఖ్యమంత్రి దేశంలో ఎవరు లేరని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి ఎన్నడూ లేనివిధంగా ఈ ప్రభుత్వ హయాంలో జరిగిందన్నారు. సీసీ రోడ్లు, కాలువలు, గృహనిర్మాణాలు ఇలా అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి కనిపిస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఇంటింటికీ కుళాయి ఇచ్చే ప్రక్రియ ముమ్మరంగా సాగుతున్నాయి, ఇప్పటికే ప్రతిపల్లెలో ఓవర్ హెడ్‌ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో లాగా కావాల్సిన వారికి మాత్రమే కాకుండా, అర్హులైన ప్రతిఒక్కరికీ కులం, మతం, ప్రాంతం, పార్టీ చూడకుండా పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఏ ముఖ్యమంత్రి అయినా రూ.30లక్షలకు పైగా ఇళ్లపట్టాలు ఇచ్చిన చరిత్ర ఉందా అని ప్రశ్నించారు. పల్లెబాటలో బాగంగా మంత్రి పలు ప్రారంభోత్సవాలు చేశారు. ఉలవలదిన్నే, నేతిగుంట్లపల్లేలో గ్రామ సచివాలయాలు, నేతిగుంట్లపల్లి, బొడేవారిపల్లిలో రైతు భరోసా కేంద్రాలు ప్రారంభించారు. మరోపక్క పూజగానిపల్లి, పెద్దతాండా, కురువూరు, ఈడిగపల్లిలో ఆర్‌ఓ ప్లాంట్‌లు ప్రారంభించారు. ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, జెడ్పిటిసి జ్ఞానప్రసన్న చంద్రరెడ్డి యాదవ్, ఏఎంసీ చైర్మన్ నాగరాజురెడ్డి, జిల్లా వర్క్‌బోర్డు చైర్మన్ ఎండి అమ్ము, మున్సిపల్ చైర్మన్ హాలీం బాష, మాజీ చైర్మన్లు నాగభూషణం, షరీఫ్ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

మొండి బకాయిలపై ప్రత్యేక కార్యాచరణ

రెడ్ నోటీసులు జారీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

నగర పాలకసంస్థ పరిధిలో ఏండ్ల తరబడి ఆస్తిపన్ను ఎగవేతదారులపై నగర పాలకసంస్థ అధికారులు కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నారు. ఈమేరకు చిత్తూరు నగరపాలిక పరిధిలో 100 మంది ఆస్తి పన్ను ఎగవేత దారులకు రెడ్‌నోటీసు జారీ చేశారు. ఆస్తి పన్ను వేలల్లో నగర పాలక సంస్థకు చెల్లించకుండా రాజకీయ పలుకుడితో దర్జాగా ఎగ్గొట్టిన బడా బాబుల్లో లక్షల్లో పెండింగ్ ఉన్న వారి జాబితాలో ముందు వరసలో ఉన్న వంద మందికి ఆస్తిపన్ను వెంటనే చెల్లించకుంటే కోర్టు ద్వారా నోటీసులు జారీచేసి ఆస్తులను జప్తులకు కూడా వెనకాడబోమని హెచ్చరికలు జరీ చేశారు.

ఏటా ఆస్తిపన్ను వసూళ్ళు సాధారణ, మధ్యతరగతి వర్గాలే చెల్లిస్తున్నారు. బహుల అంతస్తుల భవనాలు నిర్మించుకొని లక్షలు, వేలల్లో పన్నులు చెల్లించకుండా దర్జాగా తిరుగుతున్న వారిపై నగర పాలక సంస్థ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా రెడ్ నోటీసులు జారీ చేస్తున్న నరగపాలక సంస్థ వేలల్లో ఆస్తి పన్ను ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరించి నగర పాలక సంస్థ అభివృద్ధికి దోహదపడాలని స్థానికులు కోరుతున్నారు.



గృహ విస్తీర్ణం లెక్కలు తీసి ఆస్తిపన్ను మతింపు వేస్తున్న నగర పాలక సిబ్బంది

రెండు నెలల్లో రూ.కోటి వసూలు

ఏళ్ల తరబడి పేరుకుపోయిన ఆస్తిపన్ను బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించిన నగర కమిషన్ డాక్టర్ జె.అరుణ మొండి బకాయిల వసూళ్లపై ప్రత్యేకదృష్టి సారించాలని రెవెన్యూ యంత్రాగానికి ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది ఒత్తిడి మేరకు రెండు నెలల కాలంలో అక్టోబర్, నవంబర్ మాసాల్లో కోటి రూపాయులు ఆస్తిపన్ను, మొండి బకాయిలను వసూలు చేయగలిగారు. ఇదే తరహాలో చిత్తూరు కార్పొరేషన్ పరిధిలో బడా బాబులు నగర పాలక సంస్థకు లక్షల్లో ఆస్తిపన్ను బకాయిలున్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న బకాయిల వసూళ్లపై దృష్టి సారించి వసూలు చేయాల్సిన అవసరముంది.

రెడ్ నోటీసులు జారీ...

నగరపాలక సంస్థ పరిధిలో దీర్ఘకాళికంగా పన్నుల చెల్లించని వారిపై రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేకంగా దష్టిసారించింది. నగరపాలక సంస్థ పరిధిలోని 50వ వార్డు సచివాలయాల పరిధిలోని టాప్ 100 బకాయిదారుల జాబితాను సిద్ధం చేశారు. ఇదే సమయంలో అత్యధిక మొత్తంలో, గతకొన్ని ఏళ్లుగా పన్నులు చెల్లించని వారి జాబితాను సిద్ధం చేశారు. ఈ జాబితా ఆధారంగా పన్ను చెల్లింపుదారులకు నగరపాలక సంస్థ నిబంధనల మేరకు నోటీసులు జారీ చేశారు. నోటీసు జారీ చేసిన స్పందించని వారికి తదుపరి చర్యల్లో భాగంగా రెడ్ నోటీసులు జారీ చేశారు. ఇదే సమయంలో ఉన్నతాధికారులు క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో తనిఖీలు వెళ్లడం, మొండి బకాయిదారులపై ఒత్తిడి తేవడం ప్రారంభించారు. ప్రధానంగా హోటళ్లు, విద్యాసంస్థలు, గ్రానైట్ పరిశ్రమలు, షోర్ రూములు, పెద్దపెద్ద వ్యాపారాలు నిర్వహిస్తున్న భవనాలకు సంబంధించి ఉన్నతాధికారులే రంగంలోకి దిగి పన్నులు చెల్లించాలని, లేనిపక్షంలో భవనాలను సీజ్ చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల కాలంలో స్టార్ హోటల్, విద్యాసంస్థకు ఉన్నతాధికారులు ఇలాంటి హెచ్చరికలు జారీ చేశారు.

అనధికార కట్టడాలను ఆదిలోనే గుర్తిసున్నాం..

- డాక్టర్ జె.అరుణ, నగర కమిషనర్

ఆస్తిపన్ను వసూలు చేసేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగింది. ఈమేరకు డివిజన్ల వారీగా పేరుకుపోయిన బకాయిదారులను గుర్తించి రెడ్ నోటీసులు జారీ చేస్తున్నాం. ఆస్తిపన్ను రూపంలో చెల్లించే డబ్బులు నగర అభివృద్ధి కోసం ఖర్చు చేయడం జరుగుతుంది. ఈవిషయాన్ని గుర్తించాలి. ఆస్తి పన్ను పెండింగ్ ఎక్కువగా ఉన్న వారికి వాయిదాల రూపంలో చెల్లించే అవకాశం కల్పించాం. అలాగే అనధికార కట్టడాలను ఆదిలోనే గుర్తించాలని వాలంటీర్లను ఆదేశించడం జరిగింది. సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని వాలంటీర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము.



ఆస్తిపన్ను వసూలులో ప్రత్యక్షంగా పాల్గొన్న నగర కమిషనర్

ప్రజా సమస్యల పరిష్కారానికే..

గడప గడపకు మన ప్రభుత్వం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని గుడిపాల మండలం, రామభద్రపురం సచివాలయం, కష్ణాపురం నుంచి చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, గ్రామసచివాలయం సిబ్బంది, వాలంటీర్స్‌తో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటి గడపగడపకు వెళ్లి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఈ మూడు సంవత్సరాలలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రవేశ పెట్టిన సంక్షేమపథకాలు అందింది లేనిది స్వయంగా అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, ఎలక్ట్రిక్ పోల్స్, స్ట్రీట్‌లైట్స్ లేవు అని స్థానికులు సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. వెంటనే సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకి సూచించారు. కార్యక్రమంలో నాయకులు మండలాధ్యక్షులు ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ జనార్ధన్, వైస్ జడ్పీచైర్మన్ రమ్య పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

సామాజిక భద్రత పింఛన్లు పునరుద్ధరించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇస్తున్న పింఛన్లు, రేషన్‌కార్డులు నిలిపివేస్తామని చెప్పడం దారుణమని వెంటనే రేషన్‌కార్డులు, ఫించన్లు పునరుద్దరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వద్దులకు, వితంతులకు, దివ్యాంగులకు ఇతరత్రవారికి ప్రభుత్వం ప్రతినెలా ఇస్తున్న పింఛన్లతో వారి అవసరాలు తీర్చుకొనుటకు ఆసరాగా నిలుస్తున్నాయని తెలిపారు. 274 జీఓ ప్రాప్తిని సర్వేల్లో వచ్చిన రిపోర్టుల ప్రకారం నివాస ఇండ్లు వైశాల్యం 1000 చదరపు అడుగులు దాటిందని, ఎలక్ట్రికల్ మీటర్ రీడింగులో 300 యూనిట్లు దాటుతుందన్నారు. భూమి ఎక్కువుందని, ఆదాయపన్ను కడుతున్నారని, ప్రభుత్వ ఉద్యోగం కలదని సర్వేలో వచ్చిన రిపోర్టుల ప్రకారం పింఛన్లకు అర్హులు కాదని నిరూపన చేయలేకపోతే ఫించన్లు నిలిపివేస్తున్నట్లు సచివాలయం వాలంటీర్లు నోటీసులు ఇస్తున్నారు. ఈ పండగనెల పింఛన్లు వస్తాయో!..రావో అన్న ఆందోళనలో లబ్దిదారులు లబోదిబోమంటున్నారు. అర్హులై ఉండి నిరూపన చేసుకోలేని స్థితిలో ఉన్న లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరుతూ పింఛన్లు నిలిపివేస్తే ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు పేరుతో పేదలకు సంక్షేమాలు ఇస్తున్నామని సంక్షేమ ప్రభుత్వం అని చెప్తున్నది కార్డులు, పెన్షన్లు తొలగించడం సంక్షేమమా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

'గడప గడపకు మన ప్రభుత్వం '

పనులపై పురోగతి సాధించాలి : జెసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూ రైన పనుల పురోగతిపై అధికారులు ప్రత్యేకదష్టి సారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సచివాలయం నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్ వై.మేఘ స్వరూప్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా మంజూరైన పనుల పురోగతిపై ఇతర సంబంధిత అంశాలపై ఎంపీడీఓలు, సంబంధింత ఇంజనీరింగ్ శాఖాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జెసి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు 1,747 పనులను మంజూరు చేయగా.. 1,318 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. అలాగే మంజూరైన పనుల పురోగతిపై అధికారులు సంబంధితశాఖల అధికారులు దష్టి పెట్టాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలో 845పనులు, పంచాయతీరాజ్ 691 పనులు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 66 పనులు, మిగిలిన పనులు29 ఏపీఎస్పీడీసీఎల్ ఎంఏయుడి 115 పనులు జరుగుతున్నాయని తెలిపారు. సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు పనులు పూర్తిఅయిన వాటికి వెంటనే బిల్లులు చేయాలని అన్నారు. పనులు పూర్తయిన వెంటనే బిల్లులను అప్లోడ్ చేయాలన న్నారు. గడప గడప మన ప్రభుత్వంలో అందిన అర్జీలను ఎప్పటికప్పుడు సంబంధిత శాఖల ద్వారా అప్లోడ్ చేసి మంజూరు చేసు కోవాలని ఎంపీడీఓలకు సూచించారు. మంజూరైన పనులను వేగవంతం చేయాలని ఈ పనుల సంబంధించి ఇసుక, సిమెంట్‌కు ఎక్కడ సమస్యలు ఎదురు కాకుండా క్షేత్రస్థాయిలోచర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, ఎస్ఈపి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పీసిఈఓ ప్రభాకర్ రెడ్డి, సిపిఓ ఉమాదేవి, తదితరులుపాల్గొన్నారు.

ప్రభుత్వ భవన నిర్మాణాలు వేగవంతం చేయండి

జిల్లా కలెక్టర్ హరినారాయణన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రభుత్వ భవన నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా జరుగుతున్న సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్‌ల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణ పురోగతిపై మండలాల వారీగా సంబంధింత ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టరులతో 15రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించాలని తద్వారా భవనాల పురోగతి వేగవంతం అవుతుందని సూచించారు. గ్రామ సచివాలయ భవనాలకు సంబంధించి మొత్తం 524 మంజూరు అయ్యాయని, 519 పనులు సబ్మిట్ చేయగా ఇప్పటివరకు 316 పూర్తికావడం జరిగిందన్నారు. 110 పనుల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. రైతుభరోసా కేంద్రాలకు సంబంధించి మొత్తం 506 మంజూరు అయ్యాయని 504 పనులు సబ్మిట్‌కాగా.. 281 పనులు పూర్తికావడం జరిగిందన్నారు. 93 పనుల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. అలాగే డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్‌లకు సంబంధించి మొత్తం 351 పనులు మంజూరు అయ్యాయని, 351 పనులు సబ్మిట్ కాగా 106 పనులు పూర్తి కావడం జరిగిందని, 96 పనుల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని పిఆర్‌ఎస్‌ఈ చంద్రశేఖర్ రెడ్డి కలెక్టర్‌కు వివరించారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

జనవరి18,19 తేదీల్లో శిక్షణా తరగతులు

ప్రజాశక్తి- పలమనేరు: చిత్తూరు జిల్లా సిపిఎం కార్యకర్తలకు జనవరి 18, 19, 20వ తేదీలలో పలమనేరులో జరిగే శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని శనివారం సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు పిలుపునిచ్చారు. పలమనేరు పట్టణంలో సిపిఎం కార్యాలయంలో శనివారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై జిల్లాలోని నాయకులు, కార్యకర్తలకు మూడు రోజులపాటు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఈ క్లాసులకు పలమనేరు ప్రజానీకం ఆతిథ్యం ఇవ్వాలని తెలిపారు. రోజురోజుకీ ప్రజాసమస్యలు పెరుగుతున్నాయని వీటిపై నిరంతరం పోరాటం చేస్తున్న సిపిఎం బలోపేతం అయినపుడే ప్రజాసమస్యల అంత తొందరగా పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ క్లాసులకు అందరూ సహాయ సహకారాలు అందించి జయప్రదానికి కషి చేయాలని కోరారు.

పింఛన్లు, రేషన్ కార్డులు రద్దు చేయడం దుర్మార్గం...

రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వడం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇస్తున్నామని ఓ పక్క గొప్పలు చెప్తూ మరోపక్క రకరకాల కుంటి సాకలతో లక్షల్లో వాటిని రద్దు చేయడం దుర్మార్గమన్నారు. వీటిపై పేదలకు అండగా సిపిఎం కార్యకర్తలు నిలబడి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశానికి సిపిఎం నాయకులు ఈశ్వరయ్య అధ్యక్షత వహించారు. సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా, ఓబుల్ రాజు, ధనలక్ష్మి, జయంతి, రాజా, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగరాజు

బాలలలం.. భవిష్యత్ దివ్వెలం..!

అబ్బురపరిచిన 'బాలోత్సవం'

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ప్రజా'దృష్టి'

ఎటు చూసినా బాలల కోలాహలం... గాంధీ, నెహ్రూ, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు, ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి, కట్టబ్రహ్మన్న వంటి వీరులు, వీరవనితలు కలియ తిరుగుతున్నారు. దేశఖ్యాతి, కీర్తిప్రతిష్టలు, భారతీయుల గొప్పదనాన్ని తెలుపుతూ జాతీయ గీతాలాపనలు ఓ పక్క, భారతదేశ పుట్టినిల్లు అని చెప్పుకునే శాస్త్రీయనృత్యాలు కూచిపూడి, భరత ˘నాట్యా లతో మైమరిపిస్తున్న కళా ప్రదర్శనలు మరో పక్క. గ్రామీణ ప్రాంత గొప్ప దనాన్ని చాటిచెబుతూ జానపద రసరమ్యాన్ని రంగరించి గజ్జెకట్టి, డప్పు వాయిస్తూ గెంతుతున్న అద్భుత దృశ్యాలు ఇంకోపక్క. పదునైన పదధోరణితో, క్లిష్టతరమైన వాక్యాలను రంగరించి తమ గంభీర స్వరాలతో ఆశ్చర్యచకితులను చేస్తున్న ఏకపాత్రాభినయాలు ఆ పక్క. కోలాటాల కోలాహలం. చిత్ర విచిత్ర వస్త్రధారణతో చిన్నారులు చిరుసవ్వడిలు. ఏ దిక్కు చూసిన కళా సందడి.

అడుగడుగునా విద్యార్థుల సమూహం. నిమిషాల్లోనే సరికొత్త ప్రదర్శనలు. గంట మారగానే కొత్తపోటీలు. ప్రాంగణానికి ఇరువైపుల కంచు ప్రహరీల్లా నిలుచుని తమ పిల్లల ప్రతిభను ఆసక్తితో తిలకిస్తున్న తల్లిదండ్రులు. ఉపాధ్యాయుల హడావిడి. కళాప్రియుల ఉత్తేజపు కేకలు. ఇలా ఎటు చూసిన ఉత్సవ వాతవరణమే. అది ఎక్కడో కాదు. తిరుపతి కేంద్రంగా, నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ వేదికగా తిరుపతి బాలోత్సవం నిర్వహించిన విద్యార్థుల కళాపండగ వేదిక. ఇప్పటి వరకు తిరుపతే కాదు, ఉమ్మడి చిత్తూరు జిల్లాల చరిత్రలో కనీవిని ఎరుగని పిల్లల పండగ ఆ బాలోత్సవం. చూసిన ప్రతి ఒక్కరూ ముక్కున వేలేసుకునేలా జరిగిన ఉత్సవ తీరు అందర్ని అబ్బురపరిచిందనడంలో అతిశయోక్తి లేదు.

తిరుపతి బాలోత్సవం పిల్లల కోసం పనిచేసే సృజన వేదిక. పిల్లల కోసం ఒక కళాప్రపంచాన్ని సృష్టించాలన్న సత్సంకల్పం. బాలల సర్వతోముఖాభివృద్దే నిజమైన దేశాభివృద్ధి. కలలను కళలుగా మార్చు కమనీయ చైతన్యసిరులు మన బాలలు. తమస్సును చీల్చి కుషస్సును ప్రసాదించే దీప్తి మన బాలోత్సవం. ఇవిష్కృత జ్ఞాపిక. ఆలోచన దీపిక. దిశా నిర్దేశ సూచిక. అభ్యుదయ భావసదనం బాలోత్సవం. బాలల నూతన చేతనకు నాంది పలుకుతూ.. తిరుపతి బాలోత్సవం-పిల్లల పండగ. తిరుపతిలో ప్రపథమంగా జరిగిన బాలోత్సవంలో 30 అకడమిక్ 10 సాంస్కృతిక విభాగాల్లో మొత్తం 40 ఈవెంట్లు చేపట్టారు. ఇందులో ప్రభుత్వ, నగరపాలిక, టిటిడి, ప్రయివేట్ అన్ని పాఠశాలల విద్యార్థులు వేల సంఖ్యలో హాజరయ్యారు.

సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ అంటూ మూడు విభాగాలుగా విభజించి పోటీలు నిర్వహించారు. చిత్రలేఖనం, వ్యాసరచన తెలుగు, ఇంగ్లీషు, సైన్స్ ఎగ్జిబిషన్, కథా రచన తెలుగు, కవితా రచన, స్పెల్ బి ఇంగ్లీషు, జానపద నృత్యం, దేశభక్తి, అభ్యుదయ గీతాలాపన పోటీలు, శాస్త్రీయ నృత్యం, ఏకపాత్రాబి. నయాలు, ఫ్యాన్సీ డ్రస్ పోటీలు, మ్యాప్, మెమోరి టెస్ట్, తెలుగులో అనర్గళంగా మాట్లాడడం, తెలుగు, ఇంగ్లీషు ఉపన్యాసాలు, పద్యం బావం, కథ చెబుతా ఊ కొడతారా, మట్టి బొమ్మల తయారీ వంటి అనేక రకాల పోటీలను నిర్వహించారు. ఇందులో 3 తరగతి నుంచి 10వ తరగతి చదివే పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమలో దాగి ఉన్న నైపుణ్యానికి పదునుపెట్టి, ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సభల ద్వారా ముఖ్యఅతిథులు, ప్రముఖులు ద్వారా అందజేసిన ఉపన్యాసాలు పిల్లలను ఆలోచింప చేశాయి. ప్రత్యేకంగా ఆదివారం మధ్యాహ్నం నిర్వహించిన గణితావధానం ప్రదర్శన విద్యార్థులను ఎంతో చైతన్య పరిచింది.

రెండు రోజుల పాటు రంజింప చేసిన ఈ బాలోత్సవ పండగ పిల్లల్లో మరింత ఉత్తేజాన్ని నింపింది అనడంలో అతిశయోక్తి లేదు. పిల్లల్లో సంఘం పట్ల అవగాహన, మానవీయ విలువలను పెంపొందించేలా, మనోధైర్యాన్ని నింపేలా ఉత్సవం సాగింది. దీంతో రెండు రోజుల పాటు పిల్లల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. 'ఈనాటి బాలలే.. భవిష్యత్ దివ్వెలు' అనేలా ఉత్సవం సాగింది.

పిఓఎస్ యంత్రాల వినియోగంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అసిస్టెంట్ కమిషనర్ గోవర్ధన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో యూజర్ ఛార్జీల వసూలు సంబంధించి పిఓఎస్ యంత్రాల వినియోగంపై అవగాహన పెంచుకోవాలని సహాయ కమిషనర్ గోవర్ధన్ చెప్పారు. శనివారం నగరపాలక సమావేశ మందిరంలో పిఓఎస్ యంత్రాల వినియోగంపై వార్డు పారిశుధ్య పర్యావరణ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ కమిషనర్ మాట్లాడుతూ ఎన్జీటి మార్గదర్శకాలు, ప్రభుత్వ ఆదేశాల మేరకు 'క్లాప్' వార్డుల్లో యూజర్ చార్జీల వసూళ్లు జరుగుతోందన్నారు. ప్రస్తుతం యూజర్ చార్జీలను నగదు రూపంలో వసూలు చేయడం, జమ చేయడంలో ఉన్న ఇబ్బందులను అధిగమించడానికి పిఓఎస్ యంత్రాలను అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. వీటి ద్వారా క్షేత్రస్థాయిలో యూజర్ ఛార్జీల వసూలు మరింత సులభతరం అవుతుందని వివరించారు. పిఓఎస్ యంత్రాల వినియోగంపై వార్డు కార్యదర్శులకు అవగాహన కల్పించారు. మేనేజర్ ఉమామహేశ్వరరెడ్డి, మెప్మా సీఎంఎం గోపి, శానిటరీ ఇన్స్పెక్టర్లు లోకానాం, నరసింహ పాల్గొన్నారు.

బిల్లు తీసుకోవడం మరవద్దు



వినియోగదారులకు హక్కుల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఏదైనా వస్తువులు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని వినియోగదారులు జిల్లా అధ్యక్షులు అనిత తెలిపారు. శనివారం స్థానిక పివికెఎన్ ప్రభుత్వ డిగ్రీకళాశాలల్లో జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా వినియోగదారులకు జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కల్తీలు, మోసాలపై వినియోగదారుల కమిషన్ ద్వారా సత్వరన్యాయం పొందే అవకాశముందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పివికెఎన్ కళాశాల ప్రిన్సిపాల్ ఆనందరెడ్డి, తునికల కొలతల జిల్లా అధికారి దివ్య, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ సతీష్, వినియోగదారుల కమిషన్ సభ్యులు సలీమ్, కుమల పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రకాశం

ప్రజాశక్తి- కార్వేటినగరం: ప్రభుత్వ ఆస్పత్రులలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రకాశం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆస్పత్రికి సంబందించిన పలురికార్డులను పరిశీలించారు. జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు అందించడానికి ఆస్పత్రులపై ప్రత్యేకదష్టి సారించారని చెప్పారు. సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ రోగులకు వైద్య సౌకర్యాలు కల్పించాలన్నారు. అలాగే ఆరోగ్యకేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల పరిధిలోని రాజులుకండ్రిగ గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని సందర్శించి రోగులతో ముఖాముఖి నిర్వహించారు. సిబ్బంది మధ్యాహ్నం నుంచి పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను, అలాగే బెడ్ రెస్ట్ రోగులపై పర్యవేక్షించి సూచనలు సలహాలకు అందించాలన్నారు. కరోనా పై ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపినాధ్, డాక్టర్ మురళి, పర్యవేక్షకులు గాయత్రి, అంబరిష్ రాజు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో ప్రతిభ



ప్రజాశక్తి-గుడిపల్లి: గుడిపల్లి మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీల్లో సత్తా చాటారు. ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు జరిగిన త్రోబాల్ పోటీల్లో చిత్తూరు జట్టు విజేతగా నిలిచింది. ఈ జిల్లా జట్టులో అండర్-19 విభాగంలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు శివ, నాగేంద్ర, శిల్ప ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సుధాకర్‌రెడ్డి తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ భువనేశ్వరి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు సన్మానం



ప్రజాశక్తి-రొంపిచెర్ల: రొంపిచెర్ల మండలంలో అంగన్‌వాడీ కార్యకర్తగా విధులు నిర్వహిస్తూ సూపర్‌వైజర్‌గా పదోన్నతిపై బదిలీ అయిన సుహాసిని శనివారం అంగన్‌వాడీ కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. చంద్రగిరి ప్రాజెక్టులో సూపర్‌వైజర్‌గా సుహాసిని బదిలీపై వెళ్లగా.. ఇక్కడ పనిచేస్తున్న మరో సూపర్‌వైజర్ ఉమాను అన్నమయ్య జిల్లాలోని పీలేరు మండలానికి బదిలీ చేశారు. దీంతో ఇద్దరు సూపర్‌వైజర్లకు శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీడీపీవో రాజమ్మ మాట్లాడుతూ కష్టపడి పనిచేస్తే ప్రతిఒక్కరికీ ఫలితం ఉంటుందన్నారు. విధి నిర్వహణలో పదోన్నతులు, బదిలీలు ఉద్యోగులకు సహజమేనన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ భారతి, అంగన్వాడీ టీచర్లు ఆదిలేలు, లావణ్య, సంపత్ కుమారి,లక్ష్మీదేవి, షాహినా, గౌరి, లలిత, లక్ష్మీ, రమణమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

చెత్తతో సంపద తయారీపై దృష్టి



ప్రజాశక్తి-పాలసముద్రం: గ్రామాల్లో గ్రీన్ అంబాసిడర్లు చెత్తతో సంపద తయారీపై దృష్టి సారించాలని ఎంపీపీ శ్యామల శివప్రకాష్‌రాజు అన్నారు. శనివారం పాలసముద్రం సచివాలయంలో గ్రీన్ అంబాసిడర్లు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో గ్రీన్ అంబాసిడర్లు చెత్త సేకరణ బాధ్యతగా చేపడుతూ సేంద్రియ ఎరువుల తయారీపై శ్రద్ధచూపాలన్నారు. ఎరువులను రైతులకు విక్రయించి పంచాయతీ అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. అనంతరం గ్రీన్ అంబాసిడర్లకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నులగన్, వైస్ ఎంపీపీ శేఖర్, తులసి యాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



ప్రజాశక్తి-రొంపిచెర్ల: రొంపిచెర్ల క్రాస్‌లోని ఫ్యూపిల్ సాఫ్ట్ స్కూల్‌లో శనివారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను పాఠశాల ఛైర్మన్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. బొమ్మయ్యగారిపల్లెలోని చర్చి పాస్టర్ యేసుప్రభు జీవిత చరిత్రను వివరించారు. పిల్లలు దైవభక్తి కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రతాప్‌రెడ్డి, హిందీ సీనియర్ ఉపాధ్యాయులు మొహమ్మద్ రఫీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామకుప్పం: మండలంలో క్రైస్తవులు ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. శనివారం మండలంలోని 89 పెద్దూరు, వీర్నమల, గాండ్ల నగర్, బల్ల, గెరిగపల్లి, ననియాల, మండల కేంద్రంలోని హోలీ ఫ్యామిలీ, సైలెంట్ పీటర్స్ చర్చల్లో విద్యుత్ దీపాలంకరణతో సుందరంగా అలంకరించారు. మత గురువులు జీసస్ గురించి వారి ప్రాముఖ్యత బోధనలు చేశారు. సాయంత్రం ప్రార్థనలు చేశారు. అలాగే గ్రీన్‌వ్యాలీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు క్రిస్మస్ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు. అనంతరం ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



ప్రజాశక్తి-పాలసముద్రం: గ్రామాల్లో ప్రస్తుత వాతావరణ మార్పుల కారణంగా వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి మోహన్‌కృష్ణ తెలిపారు. శనివారం పాలసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్తలు సూపర్‌వైజర్ సుశీల, మురళీ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మోహన్‌కృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రస్తుత కురిసిన వర్షాలకు అక్కడక్కడ నీళ్లు నిలిచిపోయినట్లు అన్నారు. దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రం నుంచి పాలసముద్రం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు కార్యదర్శి షేక్ ఫిరోజ్‌కు సన్మానం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: చిత్తూరు జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శిగా నియమించినందుకు షేక్ ఫిరోజ్ ఖాన్‌ను మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి వైస్ ఎంపీపీ శశిరెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కష్టపడే వారికి పార్టీ గుర్తింపు ఉంటుందని మండల కో ఆప్షన్ మెంబర్ నుంచి జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శిగా ఎంపిక కావడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి, నాయకులు దేవస్వామి, మార్కొండ, రెడ్డప్ప, ముస్లిం జేఏసీ కార్యదర్శి షేక్ జిలానీ బాషా, సేవాదళ్ అధ్యక్షులు షంషీర్, మైనార్టీ నాయకులు హిదాయత్, సుహైల్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం



ప్రజాశక్తి-రామకుప్పం: సచివాలయాలకు వచ్చే ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని.. అధికారులు.. నాయకులు సమన్వయంతో పరిష్కరించాలని చిత్తూరు జిల్లా ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చల్దిగానిపల్లి పంచాయతీలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలను తెలుసుకొన్నారు. ప్రభుత్వం ద్వారా వివిధ పథకాలతో లబ్ధి పొందుతున్నారని వివరించారు. బడుగు, బలహీన వర్గాల పేదలందరికీ గహాలు మంజూరు చేయిస్తామని తెలిపారు. గ్రామాలాభివద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించి తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల నిర్మాణం, వీధి దీపాలు తదితర వాటికి ప్రాధాన్యత ఇచ్చి ఉత్తమ గ్రామాలుగా అభివద్ధి చేయడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామంలోని పలువురు వివిధ సమస్యలతో వినతులు అందించారు. సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుబ్రహ్మణ్యం, జెడ్పీటీసీ నితిన్‌రెడ్డి, మండల కన్వీనర్ బాబురెడ్డి, కోకన్వీనర్ చంద్రారెడ్డి ,ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి, సర్పంచులు మురళీ, రాజగోపాల్ , రాజేంద్రప్రసాద్, యశ్వంత్‌రెడ్డి, ఎంపీడీవో రాధాకష్ణ, పలువురు నేతలు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యఉద్యోగుల సమస్యపై పోరాటాలు తీవ్రతరం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 70వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.బాలరాజనాయుడు శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 70సంవత్సరాలుగా వైద్యఉద్యోగుల సమస్యలపై, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పైన వివిధ విభాగాలలో వివిధ కేటగిరిల సమస్యల పైన నిరంతరం రాజీలేని పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారం కోసం కషి చేయాలని పిలుపునిచ్చారు. వైద్యఉద్యోగులకు సంబంధించిన పిఆర్‌సి, డీఏలను అరియర్స్, అడ్వాన్స్‌లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వైద్యఉద్యోగులకు ప్రతినెలా జీతం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని, వైద్య ఉద్యోగులకు బయోమెట్రిక్ సమంజసం కాదని తెలిపారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.వెంకటేష్, జిల్లా కార్యదర్శి ఏ.రాధా, జిల్లా డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.జయచంద్ర, నాయకులు హిమబిందు, ధనలక్ష్మి, సునీత, నాగూర్ బాష, ఝాన్సీ లక్ష్మి, టిఆర్.బేబీ, పయని, దీప, పుష్ప, సంపూర్ణ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



ప్రజాశక్తి-సోమల: నవరత్నాలలో ఒకటైన స్వయం సహాయక సంఘాల రుణమాఫీ హామీ అమలులో భాగంగా మూడో విడత వైఎస్సార్ ఆసరా అమలుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని వెలుగు ఏపీఎం శివ తెలిపారు. శనివారం సోమల, ఇరికిపెంట సచివాలయాలలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వం నుంచి వచ్చిన లబ్ధిదారుల జాబితాలను సచివాలయాలలో నోటీసు బోర్డు లో ప్రదర్శించడం జరిగిందన్నారు. సోమల మండలంలో 908 స్వయం సహాయక సంఘాలలోని 7706 మంది సభ్యులకు రూ.7 కోట్లు పంపిణీ కోసం అర్హత కలిగిన లబ్ధిదారుల వివరాలను గ్రామ సచివాలయాలలో ప్రదర్శనకు ఉంచామని, ఈ జాబితాలో ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఉన్నతాధికారుల దష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తామని వివరించారు. కార్యక్రమంలో ఇరికిపెంట సర్పంచ్ రెడ్డప్ప, సోమల ఎంపీటీసీ-1 వరదం సావిత్రమ్మ, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్ కుమార్,మేనక,సంఘ మిత్రలు మౌనిక, కుమారి, శాంతమ్మ, సునీత, గీత, దేవేంద్ర సభ్యులు పాల్గొన్నారు.

వినూత్న మార్పులతో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం



ప్రజాశక్తి- పిచ్చాటూరు: విద్యా వ్యవస్థలో వినూత్న మార్పులతో ప్రభుత్వ పాఠశాలలు బలో పేతం అవుతున్నాయని... ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థులకు సైతం కార్పొరేట్ విద్యను అందిం చాలని లక్ష్యంతో విద్యా వ్యవస్థలో మార్పులను తీసుకొస్తున్నారని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు. శనివారం పిచ్చాటూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిచ్చాటూరు పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 284 మంది విద్యా ర్థులకు నేడు ట్యాబులు పంపిణీ చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు పాఠశాల, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

2 లక్షల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు విడుదల


ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో :

తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనానికి బాగా డిమాండ్ ఏర్పడింది. గతంలో రెండు రోజులు మాత్రమే ఈ దర్శనం వుండేది. అయితే భక్తుల ఆకాంక్షను పరిగణలోకి తీసుకున్న పాలకమండలి, ఉన్నతాధికారులు సంబంధిత నిపుణులతో చర్చించి పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం కల్పించాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే నెలలో పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు శనివారం ఆన్‌లైన్‌లో 2 లక్షల ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను టీటీడీ విడుదల చేసింది. కేవలం 40 నిమిషాల్లో టికెట్ల విక్రయం జరిగింది. జనవరి 2 నుంచి 11వ తేదీ వరకూ వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నారు. ఇదిలా వుండగా జనవరి 1న ఆఫ్‌లైన్ విధానంలో తిరుపతిలో టీటీడీ టోకెన్లను ఇవ్వనుంది. 9 కేంద్రాల ద్వారా రోజుకు 50 వేల చొప్పున 5 లక్షల టికెట్లను టీటీడీ విడుదల చేయనుంది. దీంతో భక్తులు పెద్ద ఎత్తున తిరుపతికి వచ్చి టోకెన్లను కట్టించుకోనున్నారు. అయితే భక్తుల మధ్య తొక్కిసలాట జరగకుండా టీటీడీ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

రేషన్‌కార్డుల తొలగింపునకు ప్రభుత్వం కుట్ర

ప్రజాశక్తి-పలమనేరు: రాష్ట్రంలో 15 లక్షల రేషన్‌కార్డుల తొలగింపునకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని.. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు అన్నారు. పలమనేరు పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా పేదలు దరఖాస్తు చేసుకుంటే 10 రోజుల్లో రేషన్ కార్డు, 20 రోజుల్లో పెన్షన్లు, 90 రోజుల్లో ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని చెప్పి.. నేడు 15 లక్షల రేషన్ కార్డులను రద్దు చేయడానికి కుట్ర పన్నుతు తూతూమంత్రంగా కొత్త కార్డులు ఇస్తున్నామని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గ్రామీణ సచివాలయంలో 10 శాతం, వార్డు సచివాలయంలో 15 శాతం కార్డులను తొలగించడానికి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని.. గత ప్రభుత్వాలు 4 సెంట్లు, 3 సెంట్లు, 2 సెంట్లు ఇళ్లకు పట్టాలిస్తే ప్రస్తుత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో 1.5 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో ఒక సెంటు ఇవ్వడంతో పాటు ఇల్లు ఎక్కువ కొలతల్లో ఉందని.. పింఛను రద్దు చేస్తామని చెప్పడం ఎంతవరకు న్యాయమన్నారు. సమావేశంలో పలమనేరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మద్దెల సుబ్రహ్మణ్యం, పలమనేరు పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ్ బాబు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసరి చంద్ర పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు సెక్రటరీగా మొహిద్దీన్‌బాషా



ప్రజాశక్తి-పలమనేరు: స్థానిక పట్టణానికి చెందిన ఇన్‌ఛార్జి జిల్లా ముస్లిం మైనారిటీసెల్ కార్యదర్శి వక్ఫ్‌బోర్డు సెక్రటరీగా హాజీ ఎస్ మొహిద్దీన్ బాషాను, డైరెక్టర్ జావిద్ బేగ్‌లను పలమనేరు ఎమ్మెల్యే డాక్టర్ ఎన్ వెంకటే గౌడ సిఫారసు చేయగా గౌరవ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో స్టేట్ ఛైర్మన్ ఖాదర్‌బాషా ఇద్దరినీ ఎంపిక చేశారు. పదవులు రావడానికి కషిచేసిన ఎమ్మెల్యే, మంత్రికి కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మొహిద్దీన్ బాషా మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ కోసం కషి చేస్తానని పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: గ్రామాల అభివద్ధి ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ సుష్మ అన్నారు. శనివారం మండలంలోని పెరుమాళ్ళపల్లి పంచాయతీలో సచివాలయ నిధులతో మురుగునీటి కాలువ, సీసీ రోడ్డు భూమి పూజ కార్యక్రమం జరిగినది ఈ సందర్భంగా సర్పంచ్ సుష్మా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయానికి రూ.20 లక్షలు కేటాయించిందని.. పెరుమాలపల్లి పంచాయతీకి రూ.10 లక్షలు కాగా ఇందులో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు, రూ.5 లక్షలతో మురుగునీటి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రంజిత్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రాజేష్, మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం గౌడ్, నాయకులు ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

పిఎంఈజిపి రుణాలను సకాలంలో గ్రౌండింగ్ చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో



సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు జిల్లాలో అనుకూల వాతావరణం ఉన్న విషయాన్ని విస్తత ప్రచారం కల్పించాలని, పిఎంఈజిపి రుణాలను సకాలంలో గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు మండల స్థాయిలో జరిగే సమావేశాలలో పరిశ్రమల ప్రాధాన్య తలపై అవగాహన కల్పించాలని పరిశ్రమల శాఖ ఎ.పి.ఐ.ఐ.సి., బ్యాంకర్లు సంబంధిత అధికారులతో అన్నారు. ముందుగా ప్రధాన మంత్రి ఉపాధి కార్యక్రమం (పి.ఎం.ఈ.జి.పి.) కింద కే.వి.ఐ.సి. లను సమీక్షిస్తూ లక్ష్య సాధనలో పురోగతి మెరుగుపడాలని, ఎల్.డి.ఎం. వాటికి అనుబంధ బ్యాంకులు లోన్లు ఇచ్చేలా సత్వరమే గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగల్ డెస్క్ విధానంలో జిల్లా ఏర్పడిన నాటి నుండి 422 పరిశ్రమలకు గాను 401అనుమతులు ఇచ్చామని, మరో 10 పరిశీలనలో ఉన్నాయని అన్నారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 89 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ.5.19 కోట్లు అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకష్ణ వివరిస్తూ 84 పరిశ్రమలు తనిఖీలు నిర్వహించి తగు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పరిశ్రమలకు సంబందించిన అను మతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశిం చారు. తిరుపతి, నాయుడుపేట ఏపిఐఐసికి సంబంధించి మొత్తం మూడు పరిశ్రమల స్థాపనకు స్థలం కేటా యింపుకు ఆమోదం తెలిపారు. అంతే కాకుండా పరిశ్రమల కాలపరిమితి పెంపు, సేల్ డీడ్, ప్లాట్ సబ్ డివిజన్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి ప్రతాప్ రెడ్డి, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి నాయుడుపేట చంద్ర శేఖర్, తిరుపతి సుహానా సోని, లీడ్ బ్యాంకు మేనేజర్ సుభాష్, చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకష్ణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ రమణయ్య పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ రోడ్లతో నగరాభివృద్ధి



ప్రజాశక్తి-తిరుపతి టౌన్: తిరుపతి నగరంలో చేపట్టిన మాస్టర్ ప్లాన్ రోడ్లతో నగరాభివద్ధి శరవేగంగా జరుగుతుందని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి నగరంలో జరుగుతున్న మాస్టర్ ప్లాన్ రోడ్లను శనివారం ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ తిరుపతి నగరం ఒకేచోట కేంద్రీకతం అవుతుండటంతో నగర ప్రజలు, యాత్రీకులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందనే విషయాన్ని పరిశీలించి నగరాభివద్ధికి తిరుపతి నగరానికి తూర్పు వైపున ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్ రోడ్లను తీసుకురావాలనే లక్ష్యంతో నగరపాలక సంస్థ సంకల్పంతో నూతన రహదారులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. నగరాభివద్ధికి మూలమైన 14 మాస్టర్ ప్లాన్ రోడ్లను పూర్తి చేసేందుకు అందరూ ప్రజల భాగస్వామ్యంతో పని చేద్దామ న్నారు. అభివద్ధికి దూరంగా ఉన్న కొర్లగుంట ప్రధాన రోడ్డు నేడు విస్తరణతో ఆ ప్రాంతం రాకపోకలకు చాలా సౌకర్యవంతంగా అందు బాటులోకి రానుందని తెలిపారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి మాట్లాడుతూ రూ.35 కోట్లతో ఎనిమిదిన్న కిలో మీటర్లతో కౌన్సిల్ అనుమతితో చేపట్టిన మాస్టర్ ప్లాన్ రోడ్లు అన్ని పూర్తి అయితే ప్రజలు ఆర్థికంగా లాభపడటంతో పాటు ఎన్నో విధాలుగా ప్రయోజనాలు పొందు తారన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తిచేసేందుకు ఇంజినీరింగ్, ప్లానింగ్ సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నట్లు వివరించారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే వై.ఎస్.ఆర్ మార్గ్, అన్నమయ్య మార్గ్ పూర్తితో ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉపయోగ పడుతున్నాయన్నారు. మిగిలిన కొర్లగుంట, అంకురా హాస్పిటల్, హీరోహోండా షోరూమ్, గొల్ల వానిగుంట, కొంకాచెన్నయ్య గుంట, అక్కారంపల్లె, చింతల చేను మాస్టర్ ప్లాన్ రోడ్లను ప్రజల భాగస్వామ్యంతో త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసు కువస్తామన్నారు. డీఈలు విజయకుమార్ రెడ్డి, మహేష్, సంజీవ్ కుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ దేవి కుమారి, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు బాలసుబ్రమణ్యం, షణ్ముగం పాల్గొన్నారు.

క్రైం న్యూస్

కర్ణాటక మద్యం స్వాధీనం.. ఇద్దరి అరెస్టు



ప్రజాశక్తి-శాంతిపురం: రాళ్ళబూదుగురు పోలీస్ స్టేషన్ పరిధిలోని గెసికపల్లి గ్రామ సమీపంలో ఎస్సై తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా కుప్పం మండలం అడవిబూదుగూరు గ్రామానికి చెందిన సెంథిల్ కుమార్(33), తమిళనాడుకు చెందిన రాజేష్(26) కర్నాటక రాష్ట్రం నుంచి అక్రమంగా మద్యం తరలిస్తుండగా అరెస్టు చేశారు. వారి నుంచి రూ.24,692 విలువైన మద్యం బాటిళ్లను, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి వారిని రిమాండుకు పంపినట్లు ఎస్సై మునిస్వామి తెలిపారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ



ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: పెద్దకాల్వ పంచాయతీలోని మిట్ట హరిజనవాడ చర్చిలో శనివారం పేదలకు దుప్పట్లు, ఆహార సామాగ్రిని షాలోమ్ సంస్థ అధ్యక్షులు జాన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెవరెండ్ సెల్వకుమార్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా క్రిస్మస్ సందర్భంగా షాలోమ్ సంస్థ ఆధ్వర్యంలో పేద కుటుంబాలకు సాయం చేస్తున్నట్లు తెలిపారు. చిత్తూరు ఆనంద టెక్స్‌టైల్ యాజమాన్యం సహకారంతో మేనేజర్లు కాళీ, రాములు హాజరై 100 మందికి దుప్పట్లు అందించారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్ భీమనేని చిట్టిబాబునాయుడు సహకారంతో చర్చికి హాజరైన పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఫాస్టరేట్ సెక్రటరీ కోటి, ట్రెజరర్ జగన్ బాబు, పాస్టర్లు సత్యనాధ, కనక జ్యోతి, పాలసముద్రం లెక్చరర్ సూరి, టీచర్ త్యాగరాజన్ పాల్గొన్నారు.

రాస్‌లో వృద్ధులకు అన్నదానం



ప్రజాశక్తి- కార్వేటినగరం: రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వద్ధాశ్రమంలోని వద్ధులకు అల్లాగుంట గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు అదిశయం, సర్పంచ్ సుందర్‌రాజ్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని శనివారం పళ్లు, స్వీట్లతో పాటు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లతాబాలాజీ మాట్లాడుతూ ఏసుప్రభువు ఆశీస్సులు వద్ధులకు మెండుగా ఉండాలని, వారు ఆరోగ్యంగా ఉండేలా చూడాలని ప్రతి ఒక్కరూ ప్రార్థనలు చేయాలని సూచించారు. అనంతరం సర్పంచ్ సుందర్రాజ్ మాట్లాడుతూ వద్ధాశ్రమం గోడలకు సొంత నిధులు వెచ్చించి నూతన రంగులు వేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, పాస్టర్లు చార్లెస్, సెల్వం, వైసీపీ గోవిందస్వామి, ఆకుల గోపి, మాజీ సర్పంచ్ అమీద్, శేఖర్ పురుషోత్తం రాజు పలువురు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులను వినియోగించుకోండి



ప్రజాశక్తి-కార్వేటినగరం: వినియోగదారులు కొనుగోలు నాణ్యత ప్రమాణాలపై వారి హక్కులను ఉపయోగించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయులురెడ్డి అన్నారు. శనివారం వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగిన జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ వినియోగదారులు కొనుగోలు చేసే వస్తువులో నాణ్యత ప్రమాణాలలో లోటు ఉన్నట్లయితే వినియోగదారులు చట్ట ప్రకారం న్యాయస్థానాల ద్వారా పరిహారం కోరవచ్చని గుర్తు చేశారు. వస్తువులు కొనుగోలు చేస్తున్నప్పుడు బిల్లులు ఖచ్చితంగా తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సీఎన్ లత, బాబు, నర్మదా, భార్గవి, మణికంఠ విద్యార్థులు పాల్గొన్నారు.

పాస్టర్లకు క్రిస్మస్ కానుకలు



ప్రజాశక్తి-యాదమరి: క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త సౌందర్‌రాజు పాస్టర్లకు క్రిస్మస్ కానుకలను అందించారు. శనివారం మండలంలోని కోనాపల్లి గ్రామంలోని ఆయన నివాసంలో చిన్నంపల్లి పాస్టరెట్ పరిధిలోని 15 చర్చిలలో విధులు నిర్వహించే పాస్టర్లు, కార్యవర్గ సభ్యులు 90 మందికి పైగా అన్నదానం చేసి కానుకలను అందించారు. ఈ సందర్భంగా రేవరన్ ఆనంద్ స్పర్జన్ మాట్లాడుతూ దాతల దాతత్యం మరువలేనిదని, సౌందర్‌రాజు కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ బి సునీత, ఏరియా సెక్రటరీ జ్యోతి, కార్యవర్గ సభ్యులు మనోహర్, రాజశేఖర్, హెన్రీ థామస్, చంద్ర, జోసెఫ్, చల్లయ్య, రాజ కుమార్ తదితరులు పాల్గొన్నారు.